సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 07, సెప్టెంబర్ 2024 పేజీలు - 8

# జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వినాయక చవితి సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయకుడు సర్వవిఘ్నాలను తొలగించి జిల్లా ప్రజలకు మంచి చేకూర్చాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని, భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహించుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# వినాయక చవితి ఉత్సవాలకు డి.జె అనుమతులు లేవు

- వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

- ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలి



- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణం భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం కలిగించే లౌడ్ స్పీకర్లు, డి.జెలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. డి.జే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపల వద్ద గాని ఊరేగింపులకు గాని డి.జేలు ఏర్పాటు చేయకూడదని అన్నారు. గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్‌తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఎవరైనా నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు, ఇతర ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగేలా చేయరాదు అన్నారు. మండప నిర్వాహకులు విగ్రహ నిర్వహణకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు https://policeportal.tspolice.gov.in/index.htm నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో మిగతా 3లో

# హెచ్ఐవి కేసులను తగ్గించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేయాలి



## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

హెచ్ఐవి కేసులను తగ్గించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ప్రత్యేకించి కేసులు ఎక్కువగా వచ్చేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించాలని తెలిపారు. గురువారం అయన జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన, చికిత్స కోసం ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన "సంచార సమీకృత హెచ్ఐవి పరీక్ష వాహనాన్ని" జండా ఊపి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు, వాహన సౌకర్యం లేని ప్రాంతాలలో హెచ్ఐవి కేసుల గుర్తింపు, బాధితులకు చికిత్స అందించేందుకు ఈ వాహనం బాగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రజలు హెచ్ఐవి బారిన పడకుండా కౌన్సిలింగ్ చేయడం, అవగాహన తీసుకు వచ్చేందుకు గ్రామీణ ప్రాంతాలకు ఒక మంచి అవకాశమని, ఈ వాహనం ద్వారా ఎయిడ్స్ పై అవగాహనతో పాటు, చికిత్స, అలాగే కౌన్సిలింగ్, రక్త పరీక్షలు వంటివి నిర్వహించడం జరుగుతుందని, ఎక్కడైనా పాజిటివ్ కేసులు వస్తే చికిత్స అందించడానికి అవకాశం ఉందని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఎయిడ్స్ పాజిటివ్ సోకినట్లయితే ముందే గుర్తించి చికిత్స అందిస్తే బిడ్డకు నెగటివ్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కాగా ఈ సంచార సమీకృత హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్ష వాహనాన్ని రాష్ట్రంలోని 10 జిల్లాలకు కేటాయించగా, అందులో నల్గొండ జిల్లా ఒకటి. దీనిని దృష్టిలో ఉంచుకొని హెచ్ఐవి ఎయిడ్స్ పాజిటివ్ కేసులు తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ అరుంధతి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జిల్లా ఎయిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్, సూపర్వైజర్ సంపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## టీయూడబ్ల్యూజే అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో**

నేడు నల్గొండలోని జర్నలిస్టు సమస్యలపై చర్చించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. నల్గొండ లోని జిల్లా సెంటర్లో అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేస్తూ అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ అక్రిడేషన్‌కు సంబంధం లేకుండా ఇవ్వాలని సమావేశంలోని పలువురు నాయకులు పత్రిక ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. అందర్నీ సమన్వయం చేస్తూ ఇళ్లస్థలాల కొరకు కృషి చేయడం. నల్గొండ పట్టణంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కమిటీ సభ్యులు అందరూ అభిప్రాయపడ్డారు. పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జరిగిన ప్రెస్‌క్లబ్ ఎన్నిక ఏకపక్షంగా జరిగిందని, తక్షణమే దాని రద్దు చేసి పట్టణంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ సభ్యత్వాన్ని కల్పించి ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాల్సిందిగా పలువురు జర్నలిస్టులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎంపిక**

టీయూడబ్ల్యూజే, (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి. నల్లగొండ జిల్లా బ్యూరో నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి శుక్రవారం ప్రకటించారు. నల్గొండ జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా కలిమెరా నాగయ్య (ఆంధ్రజ్యోతి), జిల్లా ఉపాధ్యక్షులుగా మాధురి యాదగిరి(సూర్య), రవి (ఏబీఎన్), గోలి విజయ్(సత్యా న్యూస్), జిల్లా సెక్రెటరీగా దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి(సూర్య,) కోశాధికారిగా కట్టా సుధాకర్, (ఈనాడు) సహాయ కార్యదర్శులుగా ఆవుల లక్ష్మయ్య (సాక్షి), కందగట్ల శ్రీధర్ (ఆంధ్రప్రభ), జుబేద్ అహ్మద్ (సాహసి దక్కన్)నులను ఏకగ్రీవంగా కమిటీని ఎంపిక చేస్తున్నట్లు టి యుడబ్ల్యూజే, ఐజేయు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు.

# స్వర్ణగిరిలో శ్రీ స్వామి వారి నిత్యకళ్యాణోత్సవం

భువనగిరి మేజర్‌న్యూస్ఃశ్రీ స్వామి వారి నిత్యకళ్యాణోత్సవంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర్వ స్వామిని శ్రీ పద్మావతి గోదాదేవి సమేతంగా మణిమయ వజ్ర శోభిత స్వర్ణ అభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో స్వామి వానిరి ఆలంకరించి శ్రీవారి వైభోత్సవ మండపం నందు కొలువు తీర్చి శ్రీ స్వామి వారి నిత్యకళ్యాణబహోత్సవంను అర్చక స్వాములు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.



# వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

## టీవీఎస్ మేనేజర్ సునిల్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యమని టీవీఎస్ మేనేజర్ సునిల్ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడ టీవీఎస్ షోరూం నందు టివిఎస్ 100 సీసీ జూపిటర్ వెహికల్స్‌ను స్థానిక టూటౌన్ సిఐ నాగార్జున లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజర్ సునీల్ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలతో టీవీఎస్ యాజమాన్యంపై అందిస్తున్న వివిధ రకాల ద్విచక్ర వాహనాలను జీవితకాలం పెంచడంతో పాటు ఇంధన పొదుపు చర్యల భాగంగా పరిసరాల ప్రాంతాల వినియోగదారులు స్మార్ట్‌వర్క్‌షాప్ సర్వీస్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ మేనేజర్, అనిల్, షోరూం సేల్స్ మేనేజర్ మురళీ, సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల మండపాలకు అనుమతి తప్పనిసరి

## సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కర్ణాకర్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : వినాయకచవితి సందర్బఃగా మిర్యాలగూడ పట్టణ ప్రజలు, గణేష్ విగ్రహాలు పెట్టేవారు మండపాలు ఏర్పాటు చేసే వారు పోలీసు వారి అనుమతి తీసుకోవాలని తెలిపారు. అనుమతి కోసం పోలీసు వారికి ఆన్‌లైన్‌లో అప్లికేషన్ చేసుకోవాల్సిందిగా మిర్యాలగూడ వన్ టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కోట కరుణాకర్ సూచించారు.

# పోషన్ మాస ఉత్సవాలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : 7వ పోషణ మాసం సందర్భంగా రామన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పోషన్ మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు, పిల్లలలో రక్త హీనత, లోప పోశన లేకుండా అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. గర్భిణీ, బాలింత లకు అంగన్వాడి వద్ద భోజనం పెట్టాలని, అంగన్వాడి నిర్వాహణలో బాద్యత రాహిత్యం లేకుండా వ్యవహరించాలని, కృష్ణావేణీ అన్నారు. ఈసందర్భంగా వివిధ రకాల తక్కువ ఖర్చు పదార్థాలను ఉపయోగించి పోషకాలు ఉన్న ఆహారం ప్రదర్శించారు. అంగాన్వాడి టిచర్లుకు ప్రిస్కూల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి వి.వెంకట రమణ, ఏసిడిపిఓ మీర్జా సమీరా, ఏపిఓ పున్న వెంకటేశం, హెచ్ ఇఓ, గోపాల్, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, హేమలత, బాలమణీ, పోశన అభియాన్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# బైరు మల్లయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమం చేయాలి

## నారి ఐయిలయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, సిపిఎం సీనియర్ నాయకులు బ్కెరు మల్లయ్య స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నారి అయిలయ్య, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు 4వ వర్దంతి నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేయడంలో పోటిపడుతున్నాయని విమర్శించారు. భాజపా కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు, ఇండియా పేరును భారత్ మార్చుడమంటే సంఘ్ పరివార్ శక్తుల ఎజండాను ముందుకు తీసుకవచ్చి ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడటంలో రాష్ట్ర ప్రభుత్వం మెతకవైఖరిని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. మల్లయ్య చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి నిలకడగా పార్టీ కోసం పని చేశారని గుర్తు చేశారు. వారు గీత కార్మికుల సమస్యలపై కాకుండా వ్యవసాయ కార్మికులు, రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఫలితాలను సాధించారని చెప్పారు. నాటి నకిరేకల్ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి సహకారంతో పేదలకు భూముల పంచడంలో, ఇండ్ల స్థలాలను పంపిణీలో కీలక పాత్ర పోషించారు. గీసే వాడికే చెట్టు కావాలని అనేక పోరాటాలు సాధించి టిఎఫ్టిలను సొసైటీలుగా మార్చిన ఘనత వీరికే దక్కిందని అన్నారు. ఆబ్కారీ శాఖ వేధింపులకు వ్యతిరేకంగా గీత కార్మికులు సమీకరించి అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల శంకరయ్య, మహ్మద్ సలీం, పి.నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, పామనగుండ్ల అచ్చాలు, కొండ వెంకన్న, నలుపరాజు సైదులు, సైదులు, గణేష్, బొల్లు రవిందర్ పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, స్వతంత్ర సమరయోధులు అమరజీవి బైరు మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తామని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మండలంలోని చీదెళ్ళ గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బైరు మల్లయ్య నాలుగో వర్ధంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత సంఘం రక్షణ, అభివృద్ధి, కల్లు గీత కార్మికుల సంక్షేమ కోసం నిరంతరం పనిచేస్తున్న కల్లు గీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన బైరుమల్లయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనేక గీత కార్మిక ఉద్యమాలను నిర్వహించి కల్లుగీత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం తన జీవితాంతం పరితపించిన వ్యక్తి అని కొనియాడారు. బైరు మల్లయ్య కల్లుగీత కార్మిక ఉద్యమాలను నిర్వహించడంతో పాటు సమాజంలో జరుగుతున్న అసమానతలను రూపుమాపాలని జరిగిన అనేక పోరాటాలలో క్రియశీలక పాత్ర నల్లగొండ జిల్లాలో పోషించారని తెలిపారు. ఇప్పటి ప్రభుత్వాలు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కొన్ని హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నాయని కొత్తగా గీత రక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ఊకదంపుడు ఉపన్యాసాలు వరకే వాగ్దానాల వరకే పరిమితమవుతున్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాల గడిచినా లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ గీత కార్మికుల సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా కల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి సంక్షేమ కోసం నిధుల విడుదల చేసేలా మహనీయులు చూపిన పోరాట స్ఫూర్తితో ఉద్యమించల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు దొంతగాని రాంబాబు, తుమ్మల శ్రీనువాసు, గుడుపూరి వీరయ్య, సురభి వెంకటేశం, గుడిపురి అంజయ్య, తొండల గోపయ్య, పెద్ద మామిడి పరుశురాములు, సొంటి శ్రీను, సోమయ్య, దేశగాని రాజీవ్ గాంధీ, సత్యనారాయణ, కీర్తి శీను పాల్గొన్నారు.



# జిల్లాలోనే తుంగతుర్తి సొసైటీని ముందంజలో ఉంచాలి

## గుడిపాటి సైదులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఉమ్మడి జిల్లాలోనే తుంగతుర్తి సొసైటీని అన్ని రంగాల్లో ముందుంచేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సొసైటీ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీలో సొసైటీలో 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 8 లక్షలు మంజూరైనట్లు ఇందులో 460 మంది రైతులకు గాను రూ.3కోట్లకు పైగా రుణమాఫీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన రైతులందరికీ ఐదు రోజుల్లో రుణమాఫీ పంపిణీ చేసేందుకు సిబ్బంది పని చేస్తోందన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, డీఏపీ సకాలంలో అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత ఉపేందర్, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, చాంప్లా, ఈదప్ప, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన వి.రమేష్, ఏ.ఉపదేశ, జే వసుంధర, వి.శ్రీలతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రఘుపతి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా సన్మా నించినారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు సహజమేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు గురువయ్య, శ్రీరాములు, మధుకర్‌లు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకా వారోత్సవాలు

## అక్షరాభ్యాసం, అన్నప్రాసన ఈవెంట్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా పోషక వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం చింతపల్లి మండలం వి.టి.నగర్ సెక్టార్ పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ పంచాయతి పరిధిలో పోషణ మాసం ప్రోగ్రాం చేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో సమతుల ఆహారం గురించి గర్భిణీ, బాలిం తలకు, అవగాహన కల్పించడం, అన్నప్రాసన, అక్షర అభ్యాసం ఈవెంట్స్ చేయ డం జరిగిందని సూపర్వైజర్ సుగుణ తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారద, పద్మ, ఆయా పార్వతమ్మ, తల్లులు, పిల్లలు తదితరులు ఉన్నారు.



# జిట్టాకు ఘన నివాళి



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ ఉద్యమ ముద్దుబిడ్డ స్వర్గీయ జిట్టా బాలకృష్ణరెడ్డి చిత్రపటానికి ఎల్‌ఎచ్‌పిఎస్ జిల్లా కమీటి ఆద్వర్యంలో స్దానిక ఆమరవీరుల స్దూపం వద్ద ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ జాదవ్ మాటలాడుతు తెలంగాణ మలిదశ ఉద్యయ సమయంలో భువనగిరి నియోజక వర్గంలో యువతను ఉత్తున్న సమయత్తంచేసి రాష్ట్రంలోని దిక్చూచిగా నిలిచిన ఉద్యమ వీరుడు జిట్టా అని అన్నారు. అయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకుపోవాలని అన్నారు. వీరు లేని లోటు తీరనిది అని అన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి రాజుష్ నాయక్, రాములు నాయక్, శ్రీను నాయక్, లింగా నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.

***భువనగిరి :*** తెలంగాణ ఉద్యమము అంటే జిట్టా ...జిట్టా అంటే తెలంగాణ ఉద్యమ



నేత అని, మలిదశ తెలంగాణ ఉద్యమములో భువనగిరి నియోజక వర్గంలో తెలంగాణ ఉద్యమమును ఉరుకులు పరుగులు పెట్టించిన యువ నేత. తెలంగాణ రాష్ట్రంలోనే తనకంటు స్దానంను ఏర్పాటు చేసుకున్న ప్రజా నాయకుడు నియోకవర్గంలో మూసీ నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వేళ, మూసీ ప్రక్షాళన చేయాలన్న ఉద్యమమును తీసుకువచ్చి ప్రభుత్వాలలో కదలికను తీసుకు వచ్చిన నాయకుడు. అట్టి ప్రజా నాయకుడు ఇక లేడు అంటే ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. శుక్రవారం ఉదయం అనారోగ్యంతో తుది శ్వాస విడిచినారు. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రులు కోమటిరొడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, భువనగిరి మాజీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, అధికార, ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

***వలిగొండ :*** తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్రం కోసం ముందు నడిచిన



నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రాపోలు సుదర్శన్, కూర శ్రీను, సత్యం రెడ్డి, నాగేల్లి వలి, బాలగోని హనుమంతు, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, వివిధ పార్టీల నాయకులు, జిట్టా అభిమానులు, కాసుల వెంకన్న, పబ్బు స్వామి, పల్సం రాజు, శీలం స్వామి, మునుకుంట్ల అశోక్, అబ్దుల్, సమద్, గంగాపురం బుచ్చిబాబు, బత్తిని అరుణ్, బత్తిని బిక్షపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



***నల్గొండ టౌన్ :*** తెలంగాణ ఉద్యమ నాయకుడు పేద ప్రజల ఆశజ్యోతి భువనగిరి ముద్దు బిడ్డ జిట్టా బాలకృష్ణ రెడ్డి పార్దివ దేహానికి నివాళులు అర్పించిన నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి.



***రామన్నపేట :*** మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కే చాంద్, తెలంగాణ ఉద్యమ నేత బాలకృష్ణ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్యూరిఫై వాటర్ ఫిల్టర్స్ నిర్మించిన మొట్ట మొదటి వ్యక్తి ప్రజల మనిషి జిట్ట బాలకృష్ణరెడ్డి అని, చాంద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూనూరు శ్రీనివాస్ గౌడ్, రాఘవుల అనంత్ కుమార్, కూనూరు ఆంజనేయులు, సర్దా కృష్ణ, మల్లం సైదులు, సుర్వీ స్వామి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట :*** మలిదశ తెలంగాణఉద్యమకారుడు, బి.ఆర్.ఎస్ పార్టీ సినీయర్



నాయకులు జిట్టా బాలక్రిష్ణా రెడ్డి అకాల మరణానికి చింతిస్తూ ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళి అర్పించి మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆర్థిక సహకారం అందించాలి

## కందాల ప్రమీల



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః వరద బాధితులను ఆదుకొని ఆర్థిక సహాయం చేయాలని సిపిఐఎం పార్టీ కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో సిపిఐఎం పార్టీ మండల కమిటీ సమావేశం డెంకాల లింగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల హాజరై మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని, పేదలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారికి సరైన ఆర్థిక తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. పంటలు నష్టపోయి, పత్తిచేలు నీటమునిగి రైతులు విపరీతంగా నష్టపోవడం జరిగిందన్నారు. వరిపొలాలు వరదలకు గురై భారీగా వర్రెలు పడి భారీగా పంటనష్టం జరిగిందని పేర్కొన్నారు. పాత ఇల్లులు వర్షాలకు కూలిపోయి నిలువనీడ లేక, నిత్యవసర వస్తువులు వానకు తడిసి వంట పాత్రలు వరదలో కొట్టుకుపోయి చాలానష్టపోవడం జరిగిని వారికి ఆశ్రయం కల్పించడంలో ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, నాయకులు మక్కా బుచ్చి రాములు, సైదులు శ్రీను, కల్లూరి లింగయ్య, అంకర్ల కొమరయ్య, బట్ట అవనిజ, అంకిరెడ్డి సైదులు, చలకని కుమార్ బట్ట సైదులు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 10, 11 తేదిలలో జరుగు

# బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

## – కల్లూరి మల్లేశం



ఆత్మకూర్(ఎం), మేజర్‌న్యూస్ ః బునాదిగాని కాలువ పూర్తి చేయాలని కోరుతు సెప్టెంబర్ 10,11 తేదిలలో నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని గోదావరి జలాల సాధన వేదిక జిల్లా కో కన్వీనర్ కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆత్మకూర్,కూరెళ్ళ అంబెద్కర్ విగ్రహం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాటలాడుతు సెప్టెంబర్ 10వ తేదిన అడ్డగూడూరులో బైక్‌ర్యాలీ ప్రారంబమై మోత్కూర్, ఆత్మకూర్, మోటకొండూరు, వలిగొండ, భువనగిరి, బీబీనగర్ మండలలో యాత్ర తిరుగుతుందని తెల్పారు. ఈ కార్యక్రమమునకు రైతులు పెద్ద ఎత్తున్న హజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ కార్యరద్శి వేముల బిక్షం, నాయకులు రచ్చ గోవర్దన్, భాషబోయిన రాములు, తుమ్మల సత్యనారాయణ, బండ వీరయ్య తదితరులు పాల్గోన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు డి.జె అనుమతులు లేవు

(మొదటిపేజీ తరువాయి)

అందజేయాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి చూచనలు పాటిస్తూ సహకరించగలరని కోరారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు, ఎవ్వరికైనా ఎలాంటి సం దేహాలు ఉన్నా సంబంధిత పోలీసు వారికి లేదా 100కి సమాచారం అందించాలి.

# నేటి నుండి గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం

## కోలాహాలంగా గణేష్ విగ్రహాల తరలింపు

## జోరుగా వాన

కోదాడ, మేజర్‌న్యూస్ : నేటి నుండి జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు గ్రామ గ్రామాన వాడవాడలో ఉత్సవ కమిటీ వారు ఏర్పాట్లు పూర్తి చేశారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాధుని ఉత్సవ కమిటీల వారు విగ్రహాలను శుక్రవారం తరలించారు. యువత జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూ క్రెన్‌ల సహాయంతో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించేందుకు తరలిస్తున్నారు. దీంతో పట్టణంలో కోలాహలం నెలకొన్నది. రాజస్ధానీలు తయారు చేసే గణేష్ ప్రతిమలు మట్టితో తయారు చేసే గణేష్ విగ్రహాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చెపుతున్నారు. పట్టణంలో పలు స్వచ్ఛంద సంఘాల వారు మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నారు. కాగా గణేష్ నవరాత్రి ఉత్సవాలపై వర్షం ప్రభావం పడే అవకాశం ఉండటంతో ఉత్సవ కమిటీల వారు మండపాలను పటిష్టంగా విగ్రహాలు తడవకుండా ఏర్పాటు చేస్తున్నారు. కాగా శుక్రవారం రాత్రి భారీ వర్షం రావడంతో నవరాత్రుల ఏర్పాట్లకు కొంత ఇబ్బంది కరం ఏర్పడింది.



# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



బీబీనగర్, మేజర్‌న్యూస్ : కాలుష్యాన్ని నివారించడమే లక్ష్యంగా ప్రతి వినాయక చవితి పండగకు టైగర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తారు. అందులో భాగంగానే శుక్రవారం వినాయక చవితి పండగను పురస్కరించుకొని మండలకేంద్రంలో దాదాపు 500 వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంజాల సురేష్ గౌడ్ మాట్లాడుతూ అలుపెరుగని తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్లా బాలకృష్ణా రెడ్డి అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిన కాడి నుండి జిట్లా బాలకృష్ణా రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని గత 20 రోజుల క్రితం 500 మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయడానికి ఆర్డర్ ఇచ్చామని దురదృష్టవశాత్తు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి చెందడం చాల బాధాకరం అని ఆవేధన వ్యక్తం చేశారు. జిట్టా తెలంగాణ రాష్ట్రంలోనే ఎవ్వరు చేయలేని ప్రజా సేవ చేశారని ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ బారి నుండి కాపాడిన మహనీయుడు జిట్టా అని కొనియాడారు. జిట్లా బాలకృష్ణా రెడ్డి ఆశయాలను కొనసాగించడానికి టైగర్ చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి, మాజీ వార్డు సభ్యులు బెండె ప్రవీన్, సామల వేణు, టంటం రఘు, మంగ లింగేష్, నాయకులు సదానంద్ గౌడ్, రాకేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

***భువనగిరి :*** మట్టి గణపతిని పూజించండి పర్యవరణాన్ని కాపాడండి అని భువనగిరి




పట్టణంలోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రి శ్రీ ఆర్కే ఆసుపత్రి మరియు చావా ఫౌండేషన్ సంయుక్త ఆద్వర్యంలో శుక్రవారం ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహలను డా॥ చావా రాజ్ కుమార్, డా॥చావా ఆశ్లేష చేతుల మీదగా ప్రజలకు అందించారు. ఈ సందర్బంగా కృత్రిమ రంగులను వాడవద్దు అని మట్టితో చేసిన గనపయ్యలను మాత్రమే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

***భువనగిరి :*** గణపతి నవరాత్రుల సందర్బంగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహలనే



పూజించాలని స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సంద ర్బంగా భువనగిరి మున్సిపాల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసి ఉచితంగా పంపిణి చేసే కార్యక్రమములో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గోన్ని 3000 మట్టి విగ్రహలను మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్ల చేతుల మీదగా అందిం చారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం మాటలాడుతు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహలనే పూజించాలని కోరారు. దీనితో పర్యవరణంను కాపాడినవారమౌతామని తెల్పారు. ఈ ట్టి విగ్రహల పంపిణిలో మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేశ్ తదితరులు పాల్గోన్నారు.

***భువనగిరి :*** గణపతి ఉత్సవాల సందర్బంగా భువనగిరి పట్టణంలోని ఎస్‌వి హోటల్ నందు ఇన్నర్ విల్ క్లబ్ ఆద్వర్యంలో 100 మట్టి విగ్రహలను ప్రజలకు అందించారు. ఈ సందర్బంగా క్లబ్ ఆద్యక్షురాలు అరుణ మాటలాడుతు కృత్రిమ గణపతులను



పూజించరాదని, కేవలం మట్టి విగ్రహలనే పూజించాలని కోరారు. ఈ సందర్బంగా మనమందరం పర్యవారణంను కాపాడినవారమౌతామని తెల్పారు. కృత్రిమ రంగు లను వాడడం వలన అట్టి నీటిని తాగే జీవరాశులకు హని కలుగుతుందని తెల్పారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవంను పురష్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యా భోధనలను నిర్వహిస్తున్న ముగ్గురు మహిళ ఉపాధ్యయులకు ఘనంగా సన్మానించారు. రేపటి తరాల విద్యార్దుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని తెల్పారు. ఈ కార్యక్రమములో సెక్రటరీ డా॥చావా ఆశ్లేష్, ట్రెజరర్ వెంకటమ్మ, మాజీ అధ్యక్షురాలు డా॥జయశ్రీ, బండారు జయశ్రీ, లావణ్య, కల్పన, అండమ్మ తదితరులు పాల్గోన్నారు.

***డిండి ;*** మండల కేంద్రంలో శుక్రవారం కస్తూరి సౌండేషన్ సహాకారంతో ఆమనగంటి



అలివేలమ్మ సౌండేషన్ ఆద్వర్యంలో వినాయక చవితి పర్వదినం సందర్బంగా మట్టి వినాయక్ విగ్రహాలను ప్రంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథిదిగా పాల్గో న్న తహసీల్దార్ అంజనేయులు, ఎమ్‌డిఓ డ్యానియల్‌ల చేతులమీదుగా విగ్రహాలను పంచారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇక్కరి బాద్యతని అందరు పాటుపడాలని మట్టి గణపతి మహాగణపతి అని పేర్కొన్నా రు. రంగు వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని పాడుచేయద్దని దీనాపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి వుండాలని కొరారు. పరివాహన పరిరక్షనకే స్వచ్చంద సేవా సంఘాలు ముందుకు రావాలని వచ్చి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న కస్తూరి సౌండేష న్‌ను, ఆమనగంటి అలివేలమ్మ సౌండేషన్ సభ్యులను అబినందించారు. నేడు డిండిలో అంగడి కావడంతో ప్రజలు అదిక సంఖ్యలో వచ్చి విగ్రహాలను పోందారు. ఈ కార్యక్రమంలో డిండి మాజి ఎమ్‌పిటిసి రాధికా కృష్ణ, దేవరకొండ నియెజకవర్గ బాజాపా కన్వినర్ ఎ.టి. కృష్ణ స్తానిక గ్రామ పంచాయితి కార్యదర్శి జంగయ్య, స్తానికులు పానుగంటి నర్శింహ్మ శ్రీనివాస్ గౌడ్, ఎలకుర్తి మల్లేశ్, సంద్రాల రమేష్, సైదా, అంజి, సాయి గౌడ్, పోల వెంకటేశ్, శ్రీనివాస్, రమేష్ పాల్గోన్నారు.

***హాలియా :*** హాలియా మున్సిపాలిటీలో శుక్రవారం పురపాలక సంఘం హాలియ



కార్యాలయ ఆవరణలో ఉచిత మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కమిష నర్ ఎం.రామదుర్గా రెడ్డి, వైస్ చైర్ పర్సన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు, 12వ వార్డు కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాపల సైదులు, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, పుర ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ పిసిసి చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగా బీసీ వర్గాన్నికి చెందిన ఎంఎల్‌సి మహేశ్ కుమార్‌ను ఆల్ ఇండియా కాంగ్రేస్ కమీటి నిమిచ డం పట్ల పిసిసి ప్రదాన కార్యదర్శి బీసీ సీనియర్ కాంగ్రేస్ నాయకులు ప్రమోద్ కుమార్ హర్షం వెలబుచ్చినారు. ఈ సంద ర్బంగా ప్రమోద్ కుమార్ మాటలాడుతు అదిష్టానం తెలంగాణ రాష్ట్రంలో అధ్యక్ష పదవిని బీసీలకు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెల్పారు. రాబోయో రోజులలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ మరింత పుంజుకుంటుందని తెల్పారు.

# యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కి లంబాడి ఐక్యవేదిక కోఆర్డినేటర్ సూర్యానాయక్ విజ్ఞప్తి



దామరచర్ల, మేజర్‌న్యూస్ : యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో స్థానికులకే ఉద్యోగ అవకాశా లు కల్పించాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కి లంబాడి ఐక్యవేదిక మిర్యాలగూడ కో ఆర్డినేటర్ సూర్యానాయక్ విజ్ఞ ప్తి చేయడం జరగింది. యా దాద్రి పవర్‌ప్లాంట్‌లో ఇండ్లు, భూములు కోల్పోయామని, ఇప్పటి వరకు ఆర్ అండ్ ఆర్, సెంటర్ అండ్ ల్యాండ్ లూజర్ వాళ్లకు ఉద్యోగాలు కల్పించలేదన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి కాల యాపన చేసిందన్నారు. భూనిర్వాసితులు బ్రతుకు దెరువు కోసం కూళీలుగా మారా రాన్నారు. టిజెన్‌కో వారు బయట వాళ్లని ఉద్యోగంలో తీసుకుంటున్నారని, కానీ మమ్మల్నీ పట్టించుకొనే నాధుడే లేరన్నారు. వారికి న్యాయం చేయాలని కోరారు.

# విద్యార్ధులకు పలకలు, పెన్నులు, పండ్లు, స్నాక్స్ పంపిణీ




శాలిగౌరారం మేజర్ న్యూస్ః లయన్స్‌క్లబ్ రాష్ట్ర పాస్ట్ మల్లిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ తీగల మోహన్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. శాలిగౌరారంలోని అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు ప్రాథమిక పాఠశాల విద్యార్ధులకు పెన్నులు, పలకలు, పండ్లు స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అభ్యక్షులు డెంకల సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ చామల మహేందర్ రెడ్డి, కోశాధికారి వడ్లకొండ భిక్షం, మెంబర్లు దునక వెంకన్న, గుండ్ల రామ్మూర్తి, దాచవ రం జగదీష్ బాబు, నిమ్మల వీరస్వామి, గుండు పరమేష్, పాఠశాల హెచ్‌ఎం కృష్ణ, అంగన్వాడీ టీచర్లు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుగొమ్ము ఆదర్శ పాఠశాలలో ముగిసిన ఎస్జీపి-68 క్రీడలు



నేరేడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరేడుగొమ్ము మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ఎస్జీపి-68 క్రీడలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై కె. సతీష్, సి.ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ జీవితంలో చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని, అలాగే సి. ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి మాట్లాడుతూ విద్యార్ధి దశ నుండే క్రీడల్లో ప్రతిభ చూపాలన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో బహుమతులు సాధించిన విద్యార్ధులకు సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి, ఎస్సై సతీష్‌లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హల్, మహిళా సాధికారత భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 33వ వార్డులో స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కమ్యూనిటీ హల్ మరియు మిళా సాధికారత భవనాలను ప్రారంబించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాటలాడుతు ఈ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ కౌన్సిలర్‌గా గెలుపోందిన దగ్గర నుండి ప్రతి నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటు,నిత్యం ప్రజా సమస్యలను తీర్చుడంలో ముందు వరసలో ఉన్నారని తెల్పారు.కాంగ్రేస్ ముక్యమంత్రి రేవంత్ రెడ్డి హమీలలో భాగంగా ఇచ్చిన "ఆరు గ్యారంటి"పథకాలను వార్డులో అందరికి చేరే విధంగా కృషి చేసారని తెల్పారు.రానున్న రోజులలో ప్రభుత్వ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందరికి అందెలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పిసిసి ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్,భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్,తదితరులు పాల్గోన్నారు.

### ఇంద్రపాల్‌నగరంలో

# వైఆర్ జికేర్ లింకు వర్కర్లకు అవగాహన



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇంద్రపాల్ నగరంలో వైఆర్‌జి కేర్ లింకు వర్కర్స్ స్కీం సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఐవి రక్త పరీక్షల పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ 6 నెలలకు ఒకసారి తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవాలి ముఖ్యంగా హెచ్‌ఐవి అనే వ్యాధి నాలుగు విధాలుగా వ్యాపిస్తుందని వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి పూస బాలమణీ నర్సింహా, పల్లె దవఖాన మెడికల్ ఆఫీసర్ ఏఎన్‌ఎం అరుంధతి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.కె రసూల్, డిఆర్ పి బిక్షమయ్య,లింకు వర్కర్లు పాల్గొన్నారు.

# మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల సత్యనారాయణ మృతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇంద్రపాల్ నగరం గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ పగడాల సత్యనారాయణ శుక్రవారం మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

### తెలంగాణ పిసిసి చీఫ్‌గా

# మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ పిసిసి చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్‌ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్ శుక్రవారం స్వీట్లు పంపిణీ చేసి తన ఆనందాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, పేదల పార్టీ అని ఇక్కడ అందరికీ సమ న్యాయం జరుగుతుందని అన్నారు. అధిష్టానం ఎల్లప్పుడూ సరియైన నిర్ణయం తీసుకుంటుందని ఆ క్రమంలోనే మహేష్ కుమార్ గౌడ్‌ను పీసీసీ చీఫ్‌గా నియ మించడం జరిగిందని అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కుంట చంద్రా రెడ్డి, నాయకులు పాల్వాయి పరశురాములు, పాల్వాయి సూరయ్య, ఎనగందుల సోమయ్య, సైరెడ్డి ఆదిరెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ ఆదేశానుసారం

# తుమ్మల చెరువు కట్టను పరిశీలించిన మండల అధికారులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా మండల కేంద్రంలోని తుమ్మలచెరువు కట్ట తెగిపోతుందని వెంటనే మరమ్మత్తులు చేయించాలని మండల కేంద్రం నుండి కలెక్టర్ కార్యాలయానికి చరవాణిలో సమాచారం అందగా కలెక్టర్ వెంటనే స్పందించి మండల అభివృద్ధి అధికారికి ఆదేశాలు జారీ చేయడంతో మండల అభివృద్ధి అధికారి సునీత, ఇరిగేషన్ డిఈ హరికృష్ణలు తుమ్మలచెరువు కట్టను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్ట సరిగానే ఉన్నదని ఎక్కడ తెగిపోలేదని, చివరి భాగంలో కొంతవరకు వర్ష ప్రవాహానికి మట్టి కొట్టుకపోయిందని ఆ ప్రదేశంలో వెంటనే మట్టిని పోయించి లెవెల్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం వివరాలను 12వ తేదీ లోపు సమర్పించాలి

### ఏడిఏ

నడిగూడేం, మేజర్‌న్యూస్ : వరదల కారణంగా పంట నష్ట పోయిన రైతులు ఈ నెల 12వ తేదీ లోపు సంభందిత వ్యవసాయ శాఖాధికారి కి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు యల్లయ్య అన్నారు.శుక్రవారం నడిగూడేం మండలం కాగిత రామ చంద్రాపురం లో నష్ట పోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలిస్తున్న తీరును తనిఖీ చేసి మాట్లాడారు.ఈకార్యక్రమం లో మండల ఇంచార్జి వ్యవసాయ అధికారి దేవప్రసాద్,కాగిత రామ చంద్రాపురం,ఏఈఓ లు రేణుక,పిచ్చయ్య తదితరులు ఉన్నారు.



# ఆశడే సందర్భంగా పిహెచ్‌సిలో ఆశావర్కర్లలతో పాల్గొన్న ఎంపిడివో





అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : శుక్రవారం నాడు అడవిదేవుల పల్లి పిహెచ్‌సి సెంటర్‌లో జరుగు ఆశడే సమావేశమునకు పి.కరుణాకర్ రావు ఎంపిడివో హాజరై ఇట్టి సమావేశ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్స్, ఏఎన్‌ఎంలకు గ్రామాలలో జరుపు ఫీవర్ సర్వే తీరును అభినందిస్తూ ఈ మధ్యకాలంలో అధిక వర్షాల దృష్ట్యా ఇంకా ఫీవర్ సర్వే ముమ్మరం చెయ్యా లని గ్రామాలలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అజహర్ అహ్మద్ మాట్లాడుతూ ఫీవర్ సర్వే నిర్వహించి ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అవసరం ఉన్న చోట హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని తెలియజేశారు. తదుపరి అడవిదేవులపల్లి పరిధి లోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల సందర్శించి మధ్యాహ్నం భోజనం పరిశీలించారు.ఫ్రైడే డ్రైడూ సందర్భంగా గ్రామంలో ఇండ్లకు సందర్శించి నిల్వ ఉన్న నీరును తొలగిం చాలని వ్యక్తిగత పారిశుద్యం పాటి ంచాలని తెలియజేస్తూ, త్రాగునీరు వేడిచేసి చల్చార్లి త్రాగాలని ,దోమ తెరలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి మోహసీన్ బిన్ అహ్మద్ ఎంపివో, డాక్టర్ రామాంజనేయులు, సిహెచ్‌వో మహ్మద్ షహీద్, ఫయాజ్, గారలు, వై.ఉమమహేశ్వర్, ఎం.రవికుమార్, బిల్‌కలెక్టర్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలం కేటాయిస్తాం

### గుమ్మల మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించడంతో పాటు సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామని బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ కార్యవర్గం శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో వారిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నల్గొండ పట్టణంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించడం కోసం కృషి చేస్తామన్నారు. ప్రెస్‌క్లబ్ కోసం తాత్కాలిక భవనంతో పాటు స్థలాన్ని కేటాయించి అధునాతనమైన నూతన భవనాన్ని నిర్మించే వరకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు సంబంధించిన పలు విషయాలపై కులంకషంగా చర్చించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, కోశాధికారి దండంపల్లి రవికుమార్, కమిటీ సభ్యులు జిల్లా యాదయ్య, మనే శోభన్ బాబు, ఉబ్బని సైదులు, సల్వాది జానయ్య, వంగాల శ్రీనివాస్ రెడ్డి, దున్న ప్రేమ్ కుమార్, వెంకన్న, ముచ్చర్ల విజయ్, శ్రీనివాస్, పాలకూరి శేఖర్, నీలకంఠం మధు, సత్యం, నిమ్మల కోటి, ఓడపల్లి మధు, భాస్కర్, చంద్రశేఖర్, కలీం, సతీష్, యాదయ్య, తదితరులున్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### తహసిల్దార్ సరిత

నడిగూడేం,మేజర్యూస్:వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నడిగూడేం తహసిల్దార్ సరిత అన్నారు.శురకవారం నడిగూడేం,రామ చంద్రాపురం గ్రామాల్లో వరద భాధితులకు ప్రభుత్వం నుండి వచ్చిన సహాయాన్ని అందజేసి మాట్లాడారు.వరద భాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఇమాం,పంచాయితీ కార్యదర్శి దుర్గా ప్రసాద్,గుండు శ్రీనివాస సుధీర్ ఉన్నారు.

# కాలుష్య రహితంగాని మట్టి విగ్రహాలని మాత్రమే పూజించాలి

## అడిషనల్ కలెక్టర్ టి.పూర్ణ చందర్ రావు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మట్టి విగ్రహాలు పంపిణి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కాలుష్య రహితం గాని మట్టి వినాయక విగ్రహాలని మాత్రమే పూజించాలి అని అడిషనల్ కలెక్టర్ టి.పూర్ణ చందర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను వాడవద్దనీ పిలుపునిచ్చారు. దాంతో నీళ్లు కలుషితం అవుతాయన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి తమ భక్తిని చాటుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కే.మురళి, మండల అభివృద్ధి అధికారి కే.పూజ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐలో సీట్ల భర్తికై స్పాట్ ప్రవేశం

## ప్రిన్సిపాల్ వీరవల్లి రాధకృష్ణ

డిండి,మేజర్‌న్యూస్; ప్రభుత్వ ఐటిఐ డిండిలో ని వివిధ కోర్సులలో మిగిలిన సీట్ల భర్తికై అర్హతగల అభ్యర్థుల నుండి స్పాట్ ప్రవేశాలకు ధరకాస్తులను చేసుకోవాలని ఆ సంస్థ ప్రిన్సిపాల్ వీరవల్లి రాధకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఎనిమిది , పదవ తరగతి ఉత్తీర్ణులై 1-8-2023 నాటికి 14 సంIIరాలు నిండిన , ఆసక్తి కల్గిన వారు 20- 9- 2024 ఉదయం 11 గంIIల లోపు ధరకాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఇంతకు ముందు వివిధ పేజులలో ధరకాస్తు చేసి సీట్లు రాని వారు , రిజిస్ట్రేషన్ పారంతో పాటు అన్నీ వర్జినల్ సర్టిపికెట్లతో 11-9-2024 నుండి 20-9-2024 ఉదయం 11 గంIIల వరకు స్పాట్ అడ్మిషన్ కోసం కౌన్సిలింగ్ కు హాజరు కావాలని కోరారు. ప్రవేశ ప్రక్రియ మొత్తం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశానుసారం మెరిట్ ప్రకారం నిర్వహింపబడునని తెలిపారు.

# కోదాడ మాజీ జెడ్పిటిసి కృష్ణ కుమారి మృతి

కోదాడ. సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్ ). కాంగ్రెస్ నాయకురాలు కోదాడ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మండలపు కృష్ణ కుమారి శుక్రవారం మృతి చెందారు. గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆమె ప్లేట్లెట్స్ తగ్గడంతో హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది. ఆమెకు భర్త,ఒక కుమారుడు ఉన్నారు. వారి స్వగ్రామం కోదాడ మండలంలోని కూచిపూడి. కృష్ణ కుమారి మృతి పట్ల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు లు చరవాణి ద్వారా సంతాపం తెలుపగా, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, ఎర్నేని బాబు, పారా సీతయ్య, బద్దం భద్రారెడ్డి, నంబూరు సూర్యం, శ్రీనివాస్ యాదవ్, కనగాల వెంకటరామయ్య, వేమూరు సురేష్, జనపనేని కృష్ణారావు, చామర్తి బ్రహ్మంతో పాటు పలు పార్టీల నాయకులు అధికారులు కృష్ణ కుమారి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అరగంట కురిసిన వర్షానికి మళ్లీ రోడ్లన్నీ జలమయం

కోదాడ, మేజర్‌న్యూస్ : వారం రోజుల క్రితం తుఫాన్ కారణంగా వచ్చిన వరదతో కోదాడ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలు జలమయమై తీవ్రంగా పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన విషయం మరవక ముందే ఆ బాధితులు ఇంకా కోలుకోకముందే మళ్లీ శుక్రవారం రాత్రి అరగంట పాటు భారీగా కురిసిన వర్షానికి వీధులు రోడ్లు అన్నీ జలమయమయ్యాయి. ప్రజలు మళ్లీ ఆందోళన చెందుతున్నారు. రాత్రికి మళ్ళీ ఎలాంటి వర్షం వస్తుందో ఎంత వరద వస్తుందో అని ఉప్పు ప్రాంతాల ప్రజలు భయంతో వణికి పోతున్నారు.

## దోటి విప్లవ్ కుటుంబ సభ్యులకు

# ఉపాధ్యాయులు, స్నేహితులు ఆర్థిక సహాయం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పలివెల గ్రామానికి చెందిన దోటి సైదులు పారిజాతల కుమారుడు దోటి విప్లవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతూ ఇటీవలి బైకు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. దీంతో పలివెల ఉన్నత పాఠశాలలో చదువుతూ తమతో కలిసి చదువుకున్న స్నేహితుడి మరణాన్ని తట్టుకోలేక తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతం అవుతూ తోటి స్నేహితుడు కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలని గట్టి సంకల్పంతో తమ తల్లిదండ్రులకు చెప్పి తమవంతు సహాయంగా పది వేల రూపాయలను ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో జమ చేశారు.చదువు నేర్పిన విద్యార్థి మరణం తట్టులేక ఉపాధ్యాయులు తమ వంతు సహాయంగా 12000 రూపాయలను జమ చేశారు. మొత్తంగా 22 వేల రూపాయలను శుక్రవారం తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, 9వ తరగతి విద్యార్థులు అట్టి నగదు మొత్తాన్ని అందజేసినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే తన తోటి విద్యార్థి చనిపోయిన బాధలో వారి కుటుంబానికి ఎంతో కొంత సహాయం చేసి ఆదుకోవాలనే ఉద్దేశంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులను డబ్బులు అడిగి తీసుకురావడం గొప్ప విషయమని వారు చేసిన కృషి అభినందనీయం అని అన్నారు. విరాళాలు ఇవ్వడం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవత్వంతో తోటి మనుషులకు సహాయం చేయడం ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న సూక్తిని పాటిస్తున్న విద్యార్థులను ఉపాధ్యాయులను కూడా అభినందించారు. అదేవిధంగా తల్లిదండ్రులు దోటి పారిజాత సైదులును ఓదార్చి కొడుకు లేని లోటు తీర్చలేనిదని ధైర్యంగా ఉండి ఉన్న ఒక్క కూతురు మంచిగా చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, 9వ తరగతి క్లాస్ టీచర్ వెంకటేశ్వర్లు, ఆంగ్ల ఉపాధ్యాయుడు లక్ష్మీ నరసయ్య, తెలుగు ఉపాధ్యాయుడు గేర నర్సింహా, ఫరాజ్, 9వ తరగతి విద్యార్థులు గణేష్, శివ రోహిత్ పాల్గొన్నారు.

# బెల్టు దుకాణాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు శ్రమించాలి

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు పట్టణంలోని బెల్టు దుకాణాలను పూరిస్థాయిలో మూసివేయించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం వలన అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతుండడంతో చలించి పోయిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పూర్తిస్థాయిలో మద్యం విక్రయాలను నిర్మూలించాలని నిర్ణయించుకున్నారన్నారు. ఎమ్మెల్యే సూచనల ప్రకారం పనిచేసి గ్రామంలో పూర్తిస్థాయిలో బెల్టు దుకాణాలు లేకుండా చేస్తే ఆ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. కావున ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త బెల్టు దుకాణాల నిర్మూలనకు శక్తివంతన లేకుండా పనిచేసే ఎమ్మెల్యే నిర్ణయాన్ని నూటికి నూరు శాతం అమలు చేసే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వ చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ సర్పంచ్ జాలవెంకన్న, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పాల్వాయి జితేందర్ రెడ్డి, పాలకూరి యాదయ్య, సాగర్ల లింగస్వామి, బొల్లం వెంకన్న, అన్వర్, బొడ్డు యాదయ్య, ఆరేళ్ల సైదులు, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

## ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివేష



మునుగోడు, మేజర్‌న్యూస్ : పోషకాలలో నిండి ఉన్న ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శివేష అన్నారు. శుక్రవారం మండలంలోని కల్వకుంట్ల, బట్టుగుడెం గ్రామాలలో గ్రామ పంచాయితీ ఆవరణలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు చిరు ధాన్యాలు తీసుకోలని పిలుపునిచ్చారు. అనంతరం బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో విసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవిందర్ రెడ్డి, తాజా మాజీ ఉప సర్పంచ్ కుంభం యాదగిరిరెడ్డి, బొండు రవి, మేకల ప్రవీన్ రెడ్డి, అంగన్ వాడి టీచర్లు, ఆశ, ఏఎన్ఎం డాక్టర్ సాయి ప్రకాష్ పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ప్రతి రైతు కుటుంబ నిర్ధారణ చేయించుకోవాలి

## ఏవో ఎస్.పద్మజ

మునుగోడు, మేజర్‌న్యూస్ : రేషన్ కార్డు ప్రతి రైతు కుటుంబ నిర్ధారణ చేయించుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ అన్నారు.శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో రైతు రుణమాఫీ కానీ రేషన్ కార్డు లేని రైతు కుటుంబాలను కుటుంబ నిర్ధారణ చేశారు.గ్రామంలో మొత్తం రేషన్ కార్డు లేని 42 కుటుంబాలను నిర్ధారణ చేసి గ్రూపింగ్ చేసి తన సెల్ఫీ ఫోటో తీసుకుని ఆన్లైన్లో నమోదు చేశారు.అనంతరం రుణమాఫీపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.నరసింహ గౌడ్, ఏటీఎం వెంకటేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పోషక విలువలుగల ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలి

## ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మిర్యాల నాగమణి

## కొరటికల్‌లో పోషణ అభియాన్

మునుగోడు, మేజర్‌న్యూస్ : పోషక విలువలుగల ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలి అని ఐసిడిఎస్ సూపర్వైజర్ మిర్యాల నాగమణి గర్భిణీ బాలింతలకు సూచించారు. శుక్రవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో గ్రామపంచాయితీలో అవరణలో పోషణమాసం మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు, పండ్లు, ధాన్యాలు, పప్పులు తీసుకోవాలని కోరారు. అనంతరం విసిపిసి మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ రాము, హైస్కూల్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్లు, అంగన్వాడి టీచర్స్ సుజాత, అండాలు, యాదమ్మ గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.



# శారద ఐటిఐ కళశాలలో జాబ్ మేళ

## ప్రిన్సిపల్ శ్రీను నాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణం మహబూబ్‌నగర్ రోడ్డులో ఉన్న ప్రైవేట్ శారద ఐటిఐ కళశాలలో కిన్స్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా ప్రామాణికృత అప్రెంటిస్‌షిప్ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, ఇంటర్, డిప్లమా, ఐటిఐ(ఫిట్టర్, ఎలక్ట్రికల్), 16-35 సంవత్సరాలలోపు నిరుద్యోగులు, విద్యార్థులు సెప్టెంబర్ 9వ తేదిన సోమవారం నాడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శారద ఐటిఐ కాళశాలలో మెగా జాబ్ మేళనిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీను నాయక్ తెలిపారు. ఈ జాబ్ మేళను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9948078051, 9849462675కి సంప్రదించాలని కోరారు.

# వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని వాసవిక్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పేర్కొన్నారు. వాసవిక్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా జయంతి వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ ఆవరణలో నిర్వహించిన జర్నలిస్టుడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక పాత్రికేయులను శాలువాలతో మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో జరుగుతున అవినీతి అక్రమాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరచడంలో బాధ్యతాయుతంగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వాసవీ, వనితా క్లబ్బులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల సహకారం మరువలేమన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జోన్ చైర్మన్‌లు కొత్తా లక్ష్మణ్, రాచకొండ శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీలత, వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీ నరసింహారావు, గెల్లి లక్ష్మీ ప్రసన్న, ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, గరిణె జ్యోతి, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తూరు సత్యనారయణ, క్లబ్ సభ్యులు గోళ్ల సుధాకర్, మురారిశెట్టి రమేష్, తడకమళ్ల పరమేశం, చందా కిషన్, పోతుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

***మునగాల :*** సామాజిక సేవలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవలు అభినందనీయమని మండల సీనియర్ జర్నలిస్ట్ మండల్ ప్రేస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు జి.ఎస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వాసవి భవన్ లో జరిగి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారోత్సవాలలో భాగంగా ప్రపంచ జర్నలిస్టు దినంను పురస్కరించుకొని మండలం లోని పాత్రికేయులకు మండల వాసవి క్లబ్ సభ్యులు శాలువా, ప్రత్యేక బహుమతితో గౌరవ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గౌరవ సన్మాన కార్యక్రమంలో మండల సీనియర్ జర్నలిస్ట్, మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు జి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు సామాజిక సేవలో అధినాయకత్వం పిలుపురమేరకు సెప్టెంబర్ ఆరవ తేదీని జర్నలిస్ట్ డే గా పరిగణిస్తారని అందులో భాగంగానే జర్నలిస్టులు యెక్క కృషిని అభినందిస్తూ సన్మానం చేస్తారని తెలిపారు. జర్నలిస్టులు సమాజంలోని ప్రతి సమస్యను వెలకి తీసి ప్రజలకు తెలిసే విధనంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారిధాగా ఉండి పలు సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కాపర్తి మణికంఠ కుమార్, బాబురావు, ప్రవీణ్, అఖిల్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జె.సామ్యూల్, కార్యదర్శి ఎస్కే దస్తగిరి, గోవర్ధల్, ఎల్.నాగబాబు, తమ్మల వెంకటేశ్వర్లు,ఆనంతుల శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్ట పరిహారం చెల్లించాలని తాసిల్దార్‌కు వినతి పత్రం



నడిగూడేం, మేజర్‌న్యూస్ : వరద ఉధృతికి పంట నష్ట పోయిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసారు. రంగుల బ్రిడ్జి వద్ద ఎస్కేప్ తలుపులకు మరమత్తులు చేయించాలని గండ్లను పూడ్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎకరానికి 30 వేల పంట నష్టాన్ని చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మారుతి ఉపేందర్, నాయకులు గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు, బోనగిరి ఉపేందర్, శ్రీనివాస్, పోలంపల్లి వెంకటేశ్వర్లు, కూరాకుల కృష్ణ మూర్తి, జొన్నలగడ్డ వీర గోవిందు, కాసాని శ్రీనివాసరావు, గురుస్వామి, దున్న రవి, గుజ్జా కోటయ్య, ఉన్నారు.

# గరిడేపల్లి అంగన్వాడీ సెంటర్లో ఘనంగా పోషకాహార వారోత్సవాలు



భువనగిరి మేజర్‌న్యూస్:పౌష్టిక ఆహరంతోనే చిన్నారులకు మంచి ఆరోగ్యం కలుగుతుందని వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి అన్నారు. భువనగిరి పట్టణంలోని రాంనగర్ అంగన్వాఢీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమముపై శుక్రవారం ద్వార అవగాహన కార్యక్రమమును నిర్వహంచారు. ఈ సందర్భంగా అంగన్వాఢీ కేంద్రాల పరిదిలో గల గర్భీనీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పంగరెక్క స్వామి మాటలాడుతు ప్రతి శుక్రవారం అంగన్వాఢీ కేంద్రం వద్ద గర్భీనీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు ,పిల్లలకు పోషకాహర ప్రముక్యతను గురించి తెలియ జేయాలని తెల్పారు. పిల్లలలో మేధోశక్తి,చురుకుదనం కలిగేలా ఆటపాటలతో కూడిన ఆహరంను అందించాలని తెల్పారు. పోషక ఆహరాన్ని పూర్తిగా వినియోగించుకుని రక్తహీనత నుండి కాపాడుకోవాలని తెల్పారు. ఈ కార్యక్రమములో కోఅప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్, పావని, శబరిద్దీన్, అంగన్వాఢీ టీయర్ పాల్గోన్నారు.




***గరిడేపల్లి :*** కెవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంధి, గడ్డిపల్లి అంగన్వాడీ సెంటర్-1, సెంటర్-2లలో పోషకాహార వారోత్సవాల వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంధి, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు వారి ఆహారంలో తీసుకోవలసిన పోషకాహార గురించి తెలియజేశారు. ఆహారంలో ఆకుకూరలు, పండ్లు, పాలు తీసుకోవాలన్నారు. దీని వల్ల తల్లిబిడ్డలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. వీటి వల్ల విటమిన్లు, ఖనిజ పోషకాలు శరీరానికి లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలు అయిన రాగులు, జొన్నలు, తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఫేక్, భషీర, అనిత, 25 మంది గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన




కోదాడ, మేజర్‌న్యూస్ : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థిని, విద్యార్థినిలకు శుక్రవారం అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ రాము మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో షి టీమ్స్ సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాలను అరికట్టేందుకు పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి అని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు అని బ్యాంక్ ఖాతా, ఏటీఎంకార్డ్, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దుఅని కోరారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దుఅని, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే కాలేజిలో, హాస్టళ మహిళల పై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నెంబర్ 8712686056 కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు. టీ సేఫ్" యాప్ పై యువతులు అవగాహన కలిగియుండాలని అన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో త్రివేణీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, షీ టీమ్స్ ఏఎస్ఐ కృష్ణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ గౌడు, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గోవింద్, కానిస్టేబుల్ యాకూబ్, షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, చారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు

## ప్రిన్సిపాల్ జయపాల్ రెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. సెకండ్ ఇయర్, థర్డ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులు కళాశాల అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అంబటి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం చాలామంది విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం కూడా బాగా కష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మహేష్ కుమార్, నరసింహ, మల్లేష్, శేఖర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు. మాల్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో ఫ్రెషర్స్ డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలతో అలరించారు.



# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు, మానసిక ఉల్లాసం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్‌: శుక్రవారం నాడు మిర్యాలగూడలోని ఎన్‌ఎస్‌పి క్యాంప్ డిఎస్సీ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నల్గొండ బ్యాడ్మింటన్ అసోసియేషన్ మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్ 11 బాలబాలికల బ్యాడ్మింటన్ పోటీల ముగింపు మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నచ్చిన క్రీడలో చిన్నతనం నుంచే శిక్షణ పొందుతూ నిరంతర సాధన చేస్తే భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అంజయ్య, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తోట రంగారావు, పి. నవీన్‌కుమార్, బ్యాట్ మెంబర్ యువిఎన్ బాబు, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ, నేతి రాహుల్, సాంకృత్యాన్, పలు జిల్లాల కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య




రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రముఖ కవి రచయిత డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య ఎన్నికైనారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ కౌండిన్య, ఎమ్మెల్సీలు కోదండరాం, నర్సిరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు.

# మారేపల్లిలో పోషణ్ - అభియాన్

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మండల పరిధిలోని మారేపల్లి గ్రామపంచాయతీలో సూపర్వైజర్ సరిత. అంగన్వాడి టీచర్ పెరోజ ఆధ్వర్యంలో పోషణ మాసములో భాగంగా పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. భారీ వర్షాల ప్రభావం వల్ల సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, గర్భిణీలు, బాలింతలు పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టిక ఆహారమైన ఆహారం తీసుకోవడం అంటే వాటిపై అవగాహన కల్పించడం జరిగినది. వాటిపై తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో గర్భిణీలు బాలింతలు పిల్లలు గ్రామస్తులు అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరిత, అంగన్వాడి టీచర్ ఫిరోజ ఆయా ఫౌజియా, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం అర్చకులు నిర్వహించారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : వినాయక చవితి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యావత్ తెలంగాణ ప్రజలకు, ఆలేరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరద బాధితులు త్వరితగతిన కోలుకోవాలని, రాష్ట్ర ప్రజలకు అన్ని విఘ్నాలు తొలిగిపోయి పాడి పంటలు సమృద్ధిగా పండాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గణనాథున్ని వేడుకున్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ వినాయక నవ రాత్రులను రాజకీయాలు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలన్నారు.

# ప్రజలకు, రోగులకు, వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా శుక్రవారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ హనుమంత్ కే.జండగే ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శిస్తూ ఆస్పత్రిలో అవసరమయ్యే సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం పై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజలకు, రోగులకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండా న్నారు. ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు. ప్రస్తుతం డయాల సిస్ కేంద్రంలో ఉన్న బెడ్ల కంటే ఎక్కువ బెడ్లను ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. ఆసుపత్రిలో అవసరమయ్యే మెడిసిన్‌ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలని ల్యాబ్, ఎక్స్ రే, మెడిసిన్,కావాల్సిన స్టాఫ్‌కి సంబంధించిన వివరాలను అందించాలన్నారు.



# సిజనల్ వ్యాదుల పట్లా అప్పమత్తంగా వుండాలి

### డియమ్‌హెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్

### డిండి పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖి, నిర్వహన పట్ల ఆరా





డిండి, మేజర్‌న్యూస్ ; బారి వర్షాల కారణంగా, మురుగు నీటి ప్రభావం వల్లా వచ్చే సీజనల్ వ్యాదుల పట్లా వైద్యాదికారులు, వైద్య స్బింది ప్రజలు అప్పమత్తంగా వుండాలని జిల్లా ప్రభుత్వ వైద్యాదికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. ఆయన శుక్రవారం డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనికి నిర్వహించారు. వైద్యశాల నిర్వహన విదానం, సిబ్బంది పనితీరుపై, ఈ ప్రాంతంలో వస్తున్న సీజనల్ వాద్యుల గురించి వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్బంగా వైద్య సిబ్బంది, ఆశాలతో సమావేశం నిర్వహించి ఎవరికి వారు తీసుకొవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని , నిర్తక్ష్యం వహిస్తే ముల్యం తప్పదన్నారు. నిత్యం ఎవరికి కెటాయించిన గ్రామాల్లో వారు విదిగా పర్యటిస్తు ప్రజలకు కావాల్సిన సేవలు అందిం చాలని ఎద్దైన సమాచారం వుంటే డాక్టర్‌కి తేలియపర్చాలని తెలిపారు. మండల వ్యాపితంగా అన్ని గ్రామాల్లో తగు రీతి జాగ్రత్తలు తీసుకొవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ కేస రవి స్తానిక మండల వైద్యాధికా రిణి డాక్టర్ శైలి ,ఎయన్‌ఎమ్‌లు, ఆశాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఓటరు నమోదుకై ఇంటింటి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొవాలి

### తహసీల్దార్ అంజనేయులు



డిండి, మేజర్‌న్యూస్ ; రాబోయె స్తానిక ఎన్నికల నిర్వహన కోసం ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని తహసీల్దార్ అంజనేయులు అన్నారు. ఆయన శుక్రవారం డిండి మండల కేంద్రంలో 140, 142, 143 పోలింగ్ స్టేషన్ పరిదిలో ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు, ప్రతి ఇంటిలో వున్న ఒటరు విదిగా నామోదు చేసుకొవాలని తప్పులున్నచో సరి చేసుకొవాలని, మరణించిన వారు పేర్లును తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఇంటికి వెల్లి ఇంట్లొ వున్న వారి సంఖ్య నామోదు చేసుకున్న వారి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనాయర్ అస్టేంట్ అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.